# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 09 | 11.09.2025 | గురువారం | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** రైతాంగ హక్కుల కోసం కష్టాలనెదుర్కొని అణగారిన వర్గాల గౌరవాన్ని నిలబెట్టిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పాలకుర్తిలో నిర్వహించారు. రాజీవ్ చౌరస్తా వద్ద ఐలమ్మ విగ్రహానికి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పూల మాలేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు హక్కుల కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. బ్లాక్ అధ్యక్షత సత్యనారాయణ, మండలాధ్యక్షుడు కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, యాకయ్య, ఐలమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో చాకలి అయిలమ్మ వర్ధంతి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తో పాటు పలువురు ఆమె చిత్రపటానికి పూలమాలేసి సేవలను కొనియాడారు. బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, ఉల్లెంగుల సందీప్, నర్సింగ్, రజక, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే పోరాటాలు : సీపీఎం

**పాలకుర్తి, జనగామ :** భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకి విజ్ఞప్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తితో జనగామ జిల్లాలో ఇండ్ల పోరాటం నిర్వహిస్తామని మోపు కనకారెడ్డి అన్నారు. జనగామ పట్టణంలో సీపీఎం జిల్లా కార్యాలయంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి పార్టీ జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడారు.




హనుమకొండలో

# ఆర్మీ రిక్రూట్‌మెంట్

- నవంబర్ 10నుంచి 23వరకు రిక్రూట్‌మెంట్ ర్యాలీ
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ఆర్మీ, పోలీస్, రెవెన్యూ, ఇతర అధికారులతో సమావేశం



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ఆర్మీలో చేరేందుకు గత కొన్ని నెలల క్రితం ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహించగా అందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నవంబర్ 10నుండి 23వ తేదీ వరకూ ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీని ఆర్మీ అధికారులు నిర్వహిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ గురించి ఆర్మీ అధికారులు జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో సమావేశమై ర్యాలీ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని ఆర్మీ రిక్రూట్మెంట్ కల్నల్ సునీల్ యాదవ్ మాట్లాడుతూ ఆర్మీలో అగ్ని వీర్ నియామకాల కోసం గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు. ఈసారి హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీలో అగ్ని వీర్ ల నియామకాల ఇప్పటికే దరఖాస్తు ఆన్లైన్ విధానంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 9వేల మంది వరకు అభ్యర్థులు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రన్నింగ్ టెస్ట్ తో పాటు శారీరక సామర్థ్య పరీక్షలు, మెడికల్ టెస్ట్, విద్యార్హతల ధ్రువ పత్రాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటునందించాలని అన్నారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని ఆర్మీ అధికారులకు వివరించారు. రాష్ట్రంలో గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించగా ఈ ఏడాదిలో హనుమకొండ జిల్లాలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించే అవకాశం దక్కడంతో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్మీ మేజర్ ప్రకాష్ రాయ్, ఆర్మీ అధికారులు గురు దయాల్ సింగ్, సుభాష్, వి.వి. నాయుడు, వినోద్ కుమార్ శర్మ, మనీష్‌కుమార్, ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిఆర్డివో మేన శ్రీను, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, సిపిఓ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్, హనుమకొండ ఏసిపి నరసింహారావు, మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ పాల్గొన్నారు.




# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 56 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 56,06,496 విలువైన చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకువచ్చిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నమని, పేద కుటుంబాల కూతుళ్ల పెళ్లిళ్లకు ఆర్థిక అండగా ఈ పథకం మారిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇది తోడ్పడుతోందన్నారు.



## సీపీఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో..

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** వీర తెలంగాణ విప్లవోద్యమ చరిత్రను మతతత్వ శక్తులు వక్రీకరిస్తున్నాయని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, వీరవనిత కామ్రేడ్ కమ్యూనిస్టు ఐలమ్మ వర్ధంతి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్మడి రాజుల సాంబయ్య, అనంతోజు రజిత, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, గాయాల బాబు, రాజు, తూర్పాటి సారయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ వర్ధంతి

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** చాకలి ఐలమ్మ వర్ధంతిని హనుమకొండలోని శాయంపేటలో నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు. సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన త్యాగాలు మనం ఎప్పటికీ మరచిపోలేం. యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో పాల్గొనాలని నాయిని పేర్కొన్నారు.



## బాలుడి వైద్యం కోసం
# పోలీసుల సాయం

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** హసన్ పర్తి మండలం జయగిరి ప్రాంతానికి చెందిన రాజేష్ మమత దంపతుల కుమారుడు రిత్విక్ కు కొన్ని రోజులుగా డెంగ్యూ జ్వరం వస్తోంది. నిరుపేదలైన ఆయా భార్యాభర్తలు చికిత్స చేయించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వారి ఆర్థిక స్తోమతపై సామాజిక మాధ్యమాలలో ప్రచారం కావడంతో వరంగల్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం పోలీస్ సిబ్బంది స్పందించారు. 28,416/రూపాయల ఆర్థిక సాయాన్ని బాలుడి తల్లిదండ్రులకు అందించి పోలీసులు మనసున్న మారాజులని మరోసారి నిరూపించుకున్నారు.

## అనుమానాస్పదంగా మహిళ మృతి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం గ్రామంలో బానోతు లక్ష్మి(40) అనే మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. పాలకుర్తి సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమీప బంధువులే హత్య చేసి ఉంటారని తండాలోని పలువురు వాపోతున్నారు. నిందితుడిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. గ్రామస్తులు తెలిపిన మరిన్ని వివరాలు.. బాదావత్ తిరుపతితో లక్ష్మికి వివాహం జరిగగ.. 20 ఏళ్ల క్రితమే భర్త మృతి చెందారు. కూతురితో కలిసి జీవిస్తూ 5 సంవత్సరాల క్రితం కుమార్తెను వివాహం చేసింది. అయితే మంగళవారం రాత్రి కారులో ముగ్గురు వ్యక్తులు లక్ష్మి ఇంటికి వచ్చారు. ఉదయం కూలీ పనికోసం లక్ష్మిని పిలవడానికి వెళ్లిన ఓ మహిళ లక్ష్మి మృతదేహాన్ని చూసి తండా వాసులకు పోలీసులకు సమాచారం అందించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. లక్ష్మి మృతి మండల వ్యాప్తంగా చర్చనియాంశంగా మారింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల:** జనగామ జిల్లా కొడకండ్ల మండలం నర్సింగాపురం శివారులో మంగళవారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ద్విచక్ర వాహనదారుడు బుధవారం రోజు ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. పెద్ద వంగర మండలం కాన్వాయ్ గూడెం గ్రామానికి చెందిన రాసాని ఐలయ్య (30) ద్విచక్ర వాహనం మీద వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో నర్సింగాపురం శివారులో ఒక వ్యక్తి ని ఢీ కొట్టి అతను కూడా కింద పడటంతో తలకు బలమైన గాయమైంది. చికిత్స నిమిత్తం వెంటనే ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందగా కొడకండ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## కార్మెల్ లో టీచర్స్ డే సెలబ్రేషన్స్

పాలకుర్తి వాణి, పాలకుర్తి: మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ విద్యాలయంలో టీచర్స్ డే వేడుకలను బుధవారం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా అవతారం వేత్తి సహచర, ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యా బోధనలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు విద్యాలయ ప్రిన్సిపల్, కరస్పాండెంట్ లెజె బెత్ బహుమతులు, కానుకలు ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు వంశీ, తిరుమల్, వేణు తదితరులు పాల్గొన్నారు




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph :**9866366702**, RNI: TGTEL/25/A2341